క్లుప్తంగా

నియామకం



సాయికుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న బలవంతరెడ్డి

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రానికి చెందిన వల్లిగారి సాయికుమార్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బలవంతరెడ్డి సాయి కుమార్‌ను రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



బహుమతులు ప్రదానం చేస్తున్నసీఐ గంగాధర్

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని డిజైర్స్ సొసైటీలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ బాధిత చిన్నారులకు వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన చిన్నారులకు సీఐ గంగాధర్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లుగా డిజైర్ సొసైటీ ఎయిడ్స్ బాధిత చిన్నారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్ రవిబాబు, నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రషర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు పత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

సంగారెడ్డి టౌన్: అనుమతులకు మించి బ్లాస్టింగ్ చేస్తున్న క్రషర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని హత్నూర గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కలెక్టరేట్‌లో మైనింగ్ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులో కొంతకాలంగా అనుమతులకు మించి బ్లాస్టింగ్ చేస్తున్న క్రషర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. మైనింగ్ అనుమతులు కొంతమేరకే ఉన్నా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తుండటం ద్వారా పరిసర గ్రామాల రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్రషర్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటుహక్కు వినియోగం

పటాన్‌చెరు టౌన్: నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ కేంద్రం ను పటాన్‌చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణంలో స్త్రీశక్తి భవన్‌లో ఏర్పాటు చేశారు. మొత్తం 1287 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా సోమవారం 539 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని సహాయక రిటర్నింగ్ అధికారి దేవుజా, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అమీన్‌పూర్ తహసీల్దార్ రాధా తెలిపారు. మే 3వ తేదీ నుంచి 8వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. మిగతా ఉద్యోగులు 8వ తేదీ లోపు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

'బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే అసత్య ప్రచారం'

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము లేకనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఆరోపిస్తూ పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియాలో వెంకట్రామిరెడ్డి మీద బురదజల్లే విధంగా అసత్య ప్రచారంతో కూడిన వీడియోను వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వీడియో వైరల్ చేస్తున్న వారిని వెంటనే గుర్తించి కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

దిమ్మెలు కూలి.. కంచెలు కరువై

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- శిథిలావస్థకు చేరిన ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు
- ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు, మూగజీవాలు
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



సిద్దాపూర్ శివారులో దిమ్మె కూలడంతో కింద పడిన ట్రాన్స్‌ఫార్మర్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రైతుల పంట పొలాల వద్ద, ప్రజా అవసరాల నిమిత్తం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు తక్కువ ఎత్తులో ఉండటంతో మూగజీవాలు వాటిని తాకి మృత్యువాత పడుతున్నాయి. పలుచోట్ల దిమ్మెలు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉంది. సిద్దాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె పూర్తిగా కూలిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ కిందపడి పోయింది. నెలలు గడుస్తున్నా దిమ్మె నిర్మించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు.

– ఝరాసంగం(జహీరాబాద్)

తప్పని తిప్పలు

మండలంలోని పలు గ్రామాల్లో రక్షణ లేని ట్రాన్స్ ఫార్మర్లతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ లేకపోవడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో దిమ్మెలకు సైతం షాక్ రావడంతో పశువులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి.

కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు

మండల కేంద్రమైన ఝరాసంగం తోపాటు చీలపల్లి, జీర్లపల్లి, మాచనూర్ గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. కేవలం ఝరాసంగం గ్రామంలో మాత్రమే ట్రాన్స్ ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేశారు. మిగతా గ్రామాల్లో ఎక్కడా అవి కనిపించవు. ఆయా గ్రామాల్లో సుమారు 400కు పైగా ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నట్టు సమాచారం. పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



కృష్ణాపూర్ గ్రామ శివారులో రక్షణ లేకుండా ఉన్న ట్రాన్స్ ఫార్మర్

రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి



గ్రామాలతో పాటు పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలి. అవి లేకపోవడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలి. – రాంరెడ్డి, రైతు, బొప్పన్‌పల్లి



విద్యార్థినులను సన్మానించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఉజ్వల కళాశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర, పట్టణ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు అదే స్ఫూర్తి, ఒరవడిని కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చదువుల వల్ల జ్ఞానం, విచక్షణ, వివేకం, వినయం సంస్కారం అలవడుతాయన్నారు. చదువు మనిషికి ఆత్మ గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలని తెలిపారు. తన కాళ్ల మీద తాను నిలబడటానికి చదువు ఎంతో దోహదం చేస్తోందన్నారు. కళాశాల ప్రాంగణం దాటిన తరువాత మనిషిలో మిగిలిన సారమే అసలైన చదువు అని వివరించారు. కార్యక్రమంలో బైపీసీలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకర్ నేహా పిర్దోస్, పట్టణ ర్యాంకర్లు విద్యార్థులు, ఉజ్వల కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు రఘువర్ధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, ముద్దనాగు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో రెండు నెలలుగా తాగునీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునేనాథుడు కరువయ్యాడని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తాగునీటి వృథాను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కాంగ్రెస్ హామీలతో మోసపోవద్దు

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్

సదాశివపేట(సంగారెడ్డి): అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి మరోసారి మోసపోవద్దని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 25వ వార్డు, గొల్లకేరీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడూరి రమేష్, సున్నం కిరణ్, రాచిరెడ్డి, అంజియాదవ్ పాల్గొన్నారు.



సదాశివపేట పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జిన్నారం మండల పరిధిలో...

జిన్నారం (పటాన్‌చెరు): మండల పరిధిలోని అందూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను వివరించారు.

వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పటాన్‌చెరు టౌన్: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు మండలం.. ముత్తంగి గ్రామ పరిధిలోని న్యూటన్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జిన్నారం: ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్



పటాన్‌చెరు టౌన్: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్, బీజేపీలను ఓడిద్దాం



హత్నూర: ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



తెల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దాం
- మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపు

హత్నూర(సంగారెడ్డి): రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మండల పరిధిలోని షేర్‌ఖాన్‌పల్లి, రొయ్యపల్లి, నాగారం, రేండ్లగూడ, కోడిపాక, ఎల్లమ్మగూడ, వడ్డేపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. మెదక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సుజాత, హత్నూర మండల అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్, శ్రీకాంత్, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నీలం మధు గెలుపునకు శ్రమించాలి

సదాశివపేట(సంగారెడ్డి): ఇండియా కూటమి బలపర్చిన మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతు పలుకుతూ ఆయన గెలుపునకు ప్రతిఒక్కరూ శ్రమించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజోద్దీన్ పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూర్తి హామీలతో ముందుకు వస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దని సూచించారు.

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో...



జిన్నారం(పటాన్‌చెరు): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ కాలనీలలో తాము చేపడుతున్న ప్రచారానికి అన్ని వర్గాల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకులు వినోద, పూలమ్మ, లక్ష్మీ, రాజమ్మ, బిపాష, వహీదా, రహిమా, సీమ, లక్ష్మీ, పోచయ్య, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నీలం మధును అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ టీఏడీఏ చెల్లించాలి

సంగారెడ్డి టౌన్: ఎంపీ ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటున్న అంగన్వాడీ, ఆశావర్కర్లకు టీఏడీఏ చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఏవో పరమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ అంగన్వాడీ ఆశావర్కర్లకు తక్కువగా టీఏడీఏ చెల్లిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి టీఏడీఏలు పెంచాలని కోరారు.

◆ వరిధాన్యం కొనుగోలు ప్రారంభం

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా ఇప్పటివరకూ కొనుగోలు చేపట్టడంలేదని ఇటీవల రైతులు ఆందోళన వ్యక్తం చేయగా సోమవారం తడ్కల్‌లో ధాన్యం కొనుగోలు తూకం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, ఏఈఓ నాగేందర్ పాల్గొన్నారు.

◆ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఝరాసంగం(జహీరాబాద్): చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝరాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయ కమాన్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యంతో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి వేలుకి రింగ్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా గుర్తుపడితే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు.

◆ పోలింగ్ కేంద్రాల పరిశీలన

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎంపీడీఓ సత్తయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెలుతురు, నీరు, విద్యుత్ సరఫరా తదితర సదుపాయాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల పరిశీలనలో పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది ఉన్నారు.

◆ వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలి

కంగ్టి(నారాయణఖేడ్): వడదెబ్బతో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఎంపీడీఓ సత్తయ్య అన్నారు. మండలంలోని చాప్టా(కే) గ్రామ శివారులో పనులు ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా విరామ సమయంలో టెంట్ కిందకు వచ్చేటట్లు సదుపాయం కల్పించాలని పంచాయతీ సెక్రటరీలకు, ఫీల్డ్‌మెన్‌లకు సూచించారు.

◆ బీఆర్ఎస్‌కు రాజీనామా

సంగారెడ్డి: సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్ బీఆర్ఎస్‌కు సోమవారం రాజీనామా చేశారు. పార్టీలో తనకు సాముచిత స్థానం లేనందుకే పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. తర్వాత ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిస్తానని పేర్కొన్నారు.

◆ తాగునీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

సంగారెడ్డి: పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

◆ బీజేపీలో చేరిక

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

◆ మద్యం పట్టివేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అక్రమంగా మద్యంను తరలిస్తున్న వ్యక్తి పోలీసులు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 17.1లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన రామచంద్రాపురం పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్ మండలానికి చెందిన చంద్రయ్య సోమవారం రాత్రి మద్యంను తీసుకొని వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతన్ని పోలీసులు బీబీరం గూడ చౌరస్తా వద్ద ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న 17.1 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

◆ గన్స్ తయారీకి ఓడీఎఫ్‌కు ఆర్డర్

కంది(సంగారెడ్డి): పరిధిలోని ఎద్దుమైలారం ఆయుధ కర్మాగారానికి ఆయుధాల తయారీ కోసం ఆర్డర్ వచ్చినట్లు ఓడీఎఫ్ అధికారులు సోమవారం తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలో నేవి కోస్ట్ గార్డ్ డీఐజీ బిబూతి రంజన్ ఓడీఎఫ్ జీఎ బాబ్జీకి సోమవారం ఉత్తర్వులను అందజేశారు. ఓడీఎఫ్‌లో తయారుకానున్న సీఆర్ఎన్ గన్ 91 రెండు కిలోమీటర్ల లక్ష్యాన్ని ఛేదించగలవన్నారు. ఈ గన్స్‌ను నావిక దళంతో పాటు నేవి కోస్ట్ గార్డ్ సిబ్బందికి కూడా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం

జహీరాబాద్: జహీరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1984–85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు.



1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఖేడ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం



నారాయణఖేడ్: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



న్యాల్‌కల్: న్యామతాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కంగ్టి: కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపిస్తే నారాయణఖేడ్ ప్రాంతాన్ని జోడెద్దుల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖేడ్ జంట గ్రామమైన మంగలీపేట్‌లోని దుర్గాభవానీ ఆలయం నుంచి ఖేడ్ పట్టణ పురవీధుల గుండా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖేడ్ పట్టణాభివృద్ధిపై విజన్ ఉందని, 30 ఏళ్ల వరకు ఇబ్బందులు లేకుండా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌షెట్కార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్‌షెట్కార్, ముఖ్య నాయకులు సుధాకర్‌రెడ్డి, రమేష్‌చౌహాన్, వినోద్‌పాటిల్, తాహెర్, పండరిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భారీగా చేరికలు

పెద్దశంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కలకు చెంది 50 మంది బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ ఆ సంఘ రాష్ట్ర జిల్లా, డివిజన్ నాయకులు ఎమ్మెల్యే సంజీవరెడ్డిని కలిసి కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ షెట్కార్ గెలుపు కోసం కృషిచేస్తామని తెలిపారు.

ఇంటింటి ప్రచారం ముమ్మరం

న్యాల్‌కల్(జహీరాబాద్): కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌ను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని న్యామతాబాద్, మెటల్‌కుంట, ఖలీల్‌పూర్ తదితర గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెటల్‌కుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీతో పాటు మరి కొందరు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు రఫీయొద్దీన్, చంద్రప్ప, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి మండల పరిధిలో...

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని ముకుందాతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్ పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.